www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

ుజీలు: 16 + 16 సంపుటి: 51 సంచిక: 211 హైదరాబాద్ సిటీ

సోమవారం 15.11.2010

## లాలాజల గ్రంధుల వ్యాధుల నివారణకు 'సియలెండోస్కోపీ' పద్ధతి



అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ ఫ్రాన్సిస్ మార్కల్, యశోద ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జీ.ఎస్.రావు తదితరులు

సికింద్రాబాద్, నవంబరు 14 (ఆన్ లైన్): సియలెండోస్కోపీ ద్వారా లాలాజల గ్రంధుల సంబంధిత వ్యాధులను సులభంగా నివారించవచ్చని సియలెండోస్కోపి పితామహుడు, యూరోపియన్ సాలివరీ గ్లాండ్ సొసైటీ వ్యవస్థాపకుడు డాక్టర్ ఫ్రాన్సిస్ మార్కల్ అన్నారు. సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో ఆదివారం యశోద ఆస్పత్రి చెవి, ముక్కు, గొంతు విభాగం, అసోసియేషన్ ఆఫ్ ఒటొలారింగాలజీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సియలెండోస్కోపీపై జరిగిన అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సియలెండోస్కోపీ పద్ధతి ద్వారా లాలాజల గ్రంధుల సంబంధిత వ్యాధులను, అంగవైకల్యాన్ని సులభంగా నివారించడానికి వీలుకలుగుతుందన్నారు.

యశోద ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్.రావు మాట్లాడుతూ సియలెండోస్కోపీపై మరింత అవగాహన పెంచడానికి ప్రస్తుత వర్క్‌షాప్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. యశోద ఆస్పత్రి ఈఎన్‌టీ విభాగం అధిపతి డాక్టర్ దీనదయాళ్ మాట్లాడుతూ ప్రతి వెయ్యి మందిలో ఒకరు లాలాజల గ్రంధుల సంబంధిత వ్యాధులతో బాధ పడుతున్నారని చెప్పారు. సియలెండోస్కోపీ పద్ధతి ద్వారా రోగి త్వరితగతిన కోలుకోవడమే కాకుండా ఆరోగ్య స్థితి అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గతంలో ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, సిటీస్కాన్, పాలియోగ్రఫీ, ఎంఆర్‌ప పాలియోగ్రఫీ పద్ధతులను వ్యాధి నిర్ధారణకు ఉపయోగించేవారని పేర్కొన్నారు.